# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 64 | పేజీలు: 5 | వెల: రూ.3/- | సోమవారం 16 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

### కుప్పకూలిన వంతెన



**పదుల సంఖ్యలో టూరిస్టులు గల్లంతు**

**ఆరుగురి మృతదేహాలు వెలికితీత**

**పూణె జూన్ 15 (ప్రభాత ఉదయం)**

మహారాష్ట్రలో ఆదివారం పూణె సమీపంలోని ఇంద్రాయణి నదిపై వంతెన కుప్పకూలింది. ఈ ప్రమాదం లో 15 మంది

..మిగతా 2లో

## ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

### చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం



**ఉత్తరాఖండ్ జూన్ 15 (ప్రభాత ఉదయం)**

ఉత్తరాఖండ్‌లో మరో విషాద ఘటన జరిగింది. గౌరీకుండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఆర్యన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్

..మిగతా 2లో

## బాసరలో విషాదం

### గోదావరి నదిలో మునిగి ఐదుగురు మృతి



**నిర్మల్ జూన్ 15 (ప్రభాత ఉదయం)**

జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. బాసర వద్ద గోదావరి నదిలో మునిగి ఐదుగురు యువకులు మృతిచెందారు. అమ్మవారి దర్శనానికి హైదరాబాద్‌లోని చింతల్ ఏరియా నుంచి మొత్తం 18మంది భక్తులు వచ్చారు. ఈ క్రమంలో యువకులు స్నానం చేయడానికి

..మిగతా 2లో

## ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన

# ఎడ్‌టెక్ సదుపాయాలు


### ఎన్జీవో సంస్థలతో విద్యాశాఖ ఒప్పందం



**హైదరాబాద్ జూన్ 15 (ప్రభాత ఉదయం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సమక్షంలో ప్రముఖ ఎన్జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఎంవోయూ కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలను అందించనున్నది తెలంగాణ ప్రభుత్వం. ఇందుకు నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో ఈరోజు %మీూఖ% కుదుర్చుకుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో విద్యా నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు,

..మిగతా 2లో





## ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

### 'అమెరికాపై దాడి చేస్తే రివెంజ్ గట్టిగా ఉంటుంది'

### ఇరాన్‌పై జరిగిన దాడులతో అమెరికాకు సంబంధం లేదన్న ట్రంప్

**న్యూఢిల్లీ, జూన్ 15 (ప్రభాత ఉదయం)**

తమపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి గట్టి హెచ్చరిక చేశారు. టెహ్రాన్‌పై శనివారం రాత్రి జరిగిన దాడులతో తమకు సంబంధం లేదని చెప్పారు. ఇరాన్‌కు చెందిన అణ్వాయుధకేంద్రాలు, రక్షణశాఖ ప్రధాన కార్యాలయంపై పెద్దఎత్తున దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన గంటల వ్యవధిలో ట్రంప్ ఈ మేరకు స్పందించారు. ఇరాన్ దాడులు చేస్తే మునుపెన్నడూ చూడని విధంగా అమెరికా సైన్యం పూర్తి స్థాయిలో ప్రతీకార దాడులు చేస్తుందన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న సంక్షోభ పరిష్కారానికి మధ్యవర్తిత్వం చేసేందుకు సిద్ధమని ట్రంప్ తెలిపారు. చాలా సులభంగా రాజీ కుదుర్చగలనని ఆయన పేర్కొన్నారు. ఇక ఇప్పటికే ఈ దాడుల్లో ఇరాన్ పూర్తిగా నాశనం అవ్వకముందే తమతో అణు ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ టెహ్రాన్‌ను హెచ్చరించారు. ఈ మారణ హోమం ఇలాగే కొనసాగితే ఇరాన్‌లో ఏమీ మిగలదని పేర్కొన్నారు. ఒకప్పుడు ఇరానియన్ సామ్రాజ్యంగా పేరొందిన మీ దేశాన్ని కాపాడుకోవాలంటే అక్కడి పాలకులు ముందుకు రావాలని ఆయన అన్నారు. అయితే, దీనిపై ఇరాన్ స్పందిస్తూ, ప్రస్తుత పరిస్థితుల్లో అగ్రరాజ్యంతో చర్చలు అర్థరహితమని స్పష్టం చేసింది. ఒకవైపు తమపై దాడులకు మద్దతునిస్తూనే, మరోవైపు అణు ఒప్పందంపై చర్చలకు ఆహ్వానించడం సరికాదని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. ఇరాన్ చేస్తున్న దాడులను

..మిగతా 2లో



### దేశంలో 7,400లకు చేరిన

## కోవిడ్ కేసులు

**ఒక్కరోజులో 9 మంది మృతి**

**అరుణాచల్ ప్రదేశ్ మిజోరంలో కానరాని కరోనా కేసులు**

2



### జూరాల జలాశయానికి కొనసాగుతున్న

## వరద ప్రవాహం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15(ప్రభాత ఉదయం)** జూరాల ఎగువ ప్రాంతాల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో భారీగా వరద నీరు జూరాల జలాశయానికి వచ్చి చేరుతుండటంతో జూరాల వద్ద కృష్ణమ్మ జలసందడి చేస్తోంది. ఆదివారం సాయంత్రం జూరాల జలాశయానికి 20,000 క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 21,677 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.019 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తికి 19,805 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతలకు 1,500 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్టుకు 315 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం జూరాల నుంచి 21,677 క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు.

### విమాన ప్రమాదంలో 278కి చేరిన

# మృతుల సంఖ్య

### మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాణీ మృతదేహం గుర్తింపు

### ఎయిర్ ఇండియా దుర్ఘటనలో పెరిగిన మృతులు





**అహ్మదాబాద్ జూన్ 15 (ప్రభాత ఉదయం)**

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ మృతదేహాన్ని గుర్తించినట్లు ఆ రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘ్వీ తెలిపారు. రూపాణీ కుటుంబ సభ్యుల నమూనాలతో మృతదేహం డీఎన్ఏ సరిపోలిందని వెల్లడించారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ రూపానీ కుటుంబ సభ్యులను కలిసి డీఎన్ఏ సరిపోలిక గురించి తెలియజేసినట్లు రాష్ట్ర ఆరోగ్య మంత్రి రుషికేశ్ పటేల్ పేర్కొన్నారు.

**32 మృతదేహాలు గుర్తింపు**

ఇప్పటిదాకా 32 మంది మృత దేహాలను డీఎన్ఏ పరీక్ష ద్వారా గుర్తించామని బీజే వైద్య కళాశాల అదనపు సివిల్ సూపరింటెండెంట్ డాక్టర్ రజనీశ్ పటేల్ తెలిపారు. 14 మంది మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. ప్రమాద తీవ్రత వల్ల చాలా వరకు గుర్తుపట్టలేని విధంగా మృతదేహాలు కాలి పోవడంతో డీఎన్ఏ టెస్టులు చేస్తున్నామన్నారు. ఒక్కో పరీక్షకు ఎక్కువ సమయం పడుతుండడం డెడ్ బాడీల గుర్తింపు ఆలస్యం అవుతోందన్నారు. బాధితుల

## ప్రభుత్వ పాఠశాలల్లో
# అధునాతన ఎడ్‌టెక్ సదుపాయాలు

**మొదటి పేజీ తరువాయి...**

పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తున్నాయి వివిధ సంస్థలు. నందన్ నీలేకణి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్ కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్ ఫారమ్‌తో 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5,000కి పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్ ను ఈ సంస్థ అందిస్తుంది.

ఫిజిక్స్ వాలా ఇంటర్ విద్యార్థులను నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది. ఖాన్ అకాడమీ రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత %యాజువీ% (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది. డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలో ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పై జామ్ ఫౌండేషన్ ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్ మరియు కంప్యూటేషనల్ థింకింగ్ పై శిక్షణను అందిస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యా అవకాశాలను మెరుగుపరుస్తుంది.





# ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

**మొదటి పేజీ తరువాయి...**

ఆపడానికి అమెరికా, యూకే, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే ఆయా దేశాలకు చెందిన స్థావరాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే ట్రంప్ మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు చేశారు. గత కొద్ది రోజులగా అమెరికాతో ఇరాన్ అణుఒప్పంద చేసుకోవాలని చెబుతూనే వచ్చారు. అందుకోసం ఇరు దేశాల మధ్య ఒమన్ మధ్యవర్తిత్వంలో చర్చలు జరుగుతున్నాయి. దీనిపై ఇప్పటివరకు ఇరుదేశాల మధ్య 5 భేటీలు జరిగాయి. కానీ, ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఒమన్‌లో ఆదివారం జరగాల్సిన ఆరో విడత చర్చలను రద్దు చేసుకున్నారు.



## విమాన ప్రమాదంలో 278కి చేరిన మృతుల సంఖ్య

**మొదటి పేజీ తరువాయి...**

కుటుంబాలతో సమన్వయం చేసుకోవడానికి 230 బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మృతులు ఉదయపుర్, వడోదర, ఖేడా, మెహ్సానా, అహ్మదాబాద్, బోటాడ్ జిల్లాలకు చెందినవారని స్పష్టం చేశారు.

**ముమ్మరంగా దర్యాప్తు**

విషాదం జరిగిన మూడు రోజుల తర్వాత డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతులను గుర్తించే ప్రక్రియ వేగవంతమైంది. మూడు దశాబ్దాలలో దేశంలో జరిగిన అత్యంత దారుణమైన విమాన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నేతృత్వంలోని వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు దర్యాప్తు చేపడుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునే పనిలో నిమగ్నమయ్యాయి. గత మూడు రోజులుగా ఏఏఐబీ బృందం ఘటనాస్థలిలో ఉండి దర్యాప్తు చేపడుతోందని రాష్ట్ర సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

**బ్లాక్ బాక్స్ రికవరీ- దర్యాప్తులో పురోగతి**

బ్లాక్ బాక్స్ రికవరీ దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన భాగమని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బంచా నిధి పాణి అన్నారు. బ్లాక్ బాక్స్ బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌లో ఇరుక్కుపోయిందన్నారు. దాన్ని అధికారులు గుర్తించారని పేర్కొన్నారు. క్రేన్లు, కార్మికులు, ఇంజనీర్లను అందించాలని ఏఏఐబీ తమను కోరిందని, అందుకు సహకరించా మన్నారు.

**పెరిగిన మృతుల సంఖ్య**

మరోవైపు, విమాన ప్రమాదంలో మరణించినవారి సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. దుర్ఘటనలో మరణించినవారి సంఖ్య ఆదివారానికి 278 కు చేరిందని అధికారులు వెల్లడించారు. ప్రమాదస్థలిలో శిథిలాల నుంచి మృతదేహాలను వెలికితీస్తున్నామని తెలిపారు. శనివారం బీజే మెడికల్ కాలేజీ మెస్‌పై ఒక యువతి సహా మూడు మృతదేహాలు కాలిపోయిన స్థితిలో కనిపించాయన్నారు. ఆ యువతి ఎయిర్ ఇండియా సిబ్బంది అనుమానిస్తున్నామన్నారు.

**త్రుటిలో తప్పిన ముప్పు- ప్రాణాలతో బయటపడ్డ స్టూడెంట్**

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో బిహార్‌కు చెందిన వైద్య విద్యార్థి రితేశ్ కుమార్ శర్మ త్రుటిలో తప్పించుకున్నాడు. ప్రమాదం జరిగినప్పుడు తాను క్యాంటీన్‌లో భోజనం చేస్తున్నానని రితేశ్ చెప్పాడు. ఇంతలో విమానం అకస్మాత్తుగా క్యాంటీన్ భవనంలోకి ప్రవేశించిందని, పెద్ద పేలుడు సంభవించడంతో అక్కడ గందరగోళం నెలకొందన్నాడు. ఈ ప్రమాదంలో తాను గాయాలతో బయటపడ్డానని తెలిపాడు. గురువారం మధ్యాహ్నం 1.40 గంటలు అయ్యింది. మేము మెస్‌లో భోజనం చేస్తున్నాం. మా మెస్ విమానాశ్రయం నుంచి 3-4 కి.మీ దూరంలో ఉంది. మేము మొదటి అంతస్తులోని మెస్‌లో ఆహారం తింటున్నాం. విమానం ఒక్కసారిగా కూలి పోవడంతో భవనం శిథిలాలు డైనింగ్ టేబుల్ మీద పడ్డాయి. విమానం లోపల ఉంచిన లగేజ్ బ్యాగులు నా కాళ్ల మీద పడ్డాయి. అప్పుడు నా కాలు, చేతికి గాయాలు అయ్యాయి. నా కళ్ల ముందు ఇద్దరు స్నేహితులు చనిపోయారు. పేలుడు జరిగినప్పుడు మాకేమి అర్థం కాలేదు. అందరం భయంతో పరుగెత్తాం అని రితేశ్ కుమార్ శర్మ తెలిపాడు.



## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి...**

టూరిస్టులు నదిలో పడిపోయారు. వీరిలో ఆరుగురిని రక్షించారు. మరో 9మంది కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పూణె జిల్లాలోని పంప్రి చించ్ వాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుండమాల సమీపంలో ఇంద్రాయణి నదిపై ఈ ప్రమాదం జరిగింది. కుండమల ప్రముఖ పర్యాటక ప్రాంతం. ఆదివారం సెలవు దినం కావడంతో ఆ ప్రాంతంలోని ఇంద్రాయణి నదిపై ఉన్న పాత వంతెనపైకి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వచ్చారు. ఒక్కసారిగా వంతెన కూలిపోవడంతో చాలామంది పర్యాటకులు నదిలో మునిగిపోయినట్లు తెలుస్తోంది. ఆదివారం వంతెనపై పర్యాటకుల రద్దీ పెరిగినట్టు ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి. పాత వంతెన కూలిపోవడంతో చాలామంది నదిలో మునిగిపోయి ఉంటారని తెలుస్తోంది. మృతుల సంఖ్య ఇంకా తెలిసిరాలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు, విపత్తు నిర్వహణ టీంలు, గ్రామస్తులు ఘటనా స్థ లానికి చేరుకొని అత్యవసర సహాయక చర్యలు చేపట్టారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఇంద్రాయణి నది నీటిమట్టం , ప్రవాహం బాగా పెరిగింది. ఇది సహాయక చర్యలకు అడ్డంకిగా మారింది. కూలిపోయిన వంతెన దశాబ్దాల నాటిదని, పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో కుండ్ మాల ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులు, యాత్రికులకు ఇది ఉపయోగంలో ఉంది. వంతెన ప్రమాదంలో ఎంతమంది గల్లంతయ్యారు. ఎంతమంది చనిపోయారనేది తెలియాల్సి ఉంది.



## ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

**మొదటి పేజీ తరువాయి...**

గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం ఆర్యన్ ఏవియేషన్ కంపెనీ హెలికాప్టర్ 5.20 నిమిషాలకు కేదార్‌నాథ్ నుంచి భక్తులతో గుప్తకాశీ వెళ్తున్న క్రమంలో ఘటన జరిగింది. ఈ మేరకు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో బయలుదేరిన 10 నిమిషాలకే హెలికాప్టర్ కూలిపోయింది. దీంతో పైలట్, ఓ చిన్నారితో పాటు హెలికాప్టర్‌లో ఏడుగురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. సమాచారం అందుకున్న అధికారులు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, పోలీసులతో సహా అన్ని రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టాయి.

మరణించిన వారిలో
శ్రద్ధ రాజ్‌కుమార్ జైస్వాల్ (35) - మహారాష్ట్ర
కాశీ (25) - మహారాష్ట్ర
రాజ్ కుమార్ సురేష్ జైస్వాల్ (41) - గుజరాత్
విక్రమ్ - ఉత్తరాఖండ్
వినుద్ దేవి (66) - ఉత్తర్‌ప్రదేశ్
తుషిత్ సింగ్ (19) - ఉత్తర్‌ప్రదేశ్
కెప్టెన్ రాజ్ వీర్ సింగ్ చౌహాన్ (పైలట్)

ఆదివారం ఉదయం హెలికాప్టర్ కూలిపోయినట్లు సమాచారం అందింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆర్యన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్ కేదార్‌నాథ్ నుంచి గుప్తాకాశీ స్థావరానికి తిరిగి వస్తుంది. ఈ క్రమంలో వాతావరణం ఆకస్మాత్తుగా మార్పులు రావడం వల్ల ప్రమాదం జరిగింది. అయితే పైలట్ హెలిన లోయ నుంచి వారిని బయటికి తీసుకు రావడానికి ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్ కుప్పకూలి పోయింది. ప్రయాణికులను ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులతో సహా అన్ని రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకున్నాయి.

**ప్రమాదంపై సీఎం ధామి స్పందన**

ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమాచారం తెలిసిన వెంటనే సీఎం పుష్కర్ సింగ్ ధామి తన సోషల్ మీడియాలో స్పందించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులతో సహా అన్ని రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకున్నాయని పేర్కొన్నారు. ప్రయాణీకులందరి భద్రత కోసం బాబా కేదార్‌ను ప్రార్థిస్తున్నానని ఎక్స్‌లో వెల్లడించారు.



## గద్దర్ అవార్డులు స్వయంగా స్వీకరించాలి

హైదరాబాద్ జూన్ 15 (ప్రభాత ఉదయం)

గద్దర్ అవార్డులు కార్యక్రమంలో పాల్గొనే విషయంలో సినీ పరిశ్రమ తీరుపై ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజు అసంతృప్తి వ్యక్తం చేశారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ అవార్డులు వచ్చిన వారు కార్యక్రమానికి హాజరై అవార్డు తీసుకుంటే బాగుండేదన్నారు. గద్దర్ అవార్డుల వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు గంటల సమయం వెచ్చించారని పేర్కొన్నారు. కనుక సినీ పరిశ్రమకు చెందన వారు అవార్డుల పంపిణీ కార్యక్రమానికి సమయం కేటాయించాలని కోరారు. ఆర్నెల్లు కష్టపడితే గద్దర్ అవార్డుల కార్యక్రమం విజయవంతమైందని ఆయన చెప్పారు. 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్' ప్రదానోత్సవం శనివారం జరిగిన సంగతి తెలిసిందే. ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పేందుకు దిల్ రాజు ప్రెస్‌మీట్ నిర్వహించారు. నిన్న తెలంగాణ గద్దర్ అవార్డుల వేడుక గ్రాండ్‌గా జరిగింది. ఆ విషయంలో నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ అవార్డుల కోసం ఆరు నెలలుగా వర్క్ చేశాం. ఈ పురస్కారాలకు సంబంధించి కొన్ని నియమ, నిబంధనలు ఉన్నాయి. ముందుగా 2024 చిత్రాలకే అవార్డులు ఇవ్వాలనుకున్నాం. కానీ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన ఏడాది నుంచీ ఇస్తే బాగుంటుందని పలువురు సూచించారు. ఆ మేరకు ఓ కమిటీ ఏర్పాటు చేశారు. 2014 నుంచి 2023 వరకూ ఏడాదికి 3 ఉత్తమ చిత్రాలను ఎంపిక చేయడం చాలా కష్టమైన పని. ఈ వేడుకలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ పురస్కారాల వేడుక విషయంలో మాకు మార్గనిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డికి ధన్యవాదాలు అని అన్నారు.


**త్వరలో ఆంధ్రప్రదేశ్ అవార్డులు**

త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అవార్డులు ఇస్తుంది. ప్రభుత్వం నుంచి అవార్డులు వస్తున్నాయంటే, వాటిని చాలా జాగ్రత్తగా స్వీకరించాలి. ఎక్కడున్నా, షూటింగ్‌తో బిజీగా ఉన్నా కూడా తప్పకుండా రావాలి. ప్రభుత్వంతో ప్రయాణించాల్సిన బాధ్యత సినిమా వారందరికీ ఉంది. ఇకపై ప్రభుత్వం తరఫున అవార్డుల వేడుక ప్రకటన వచ్చినప్పుడు, మీ డైరీల్లో నోట్ చేసుకుని, మీకు వచ్చిన అవార్డు తప్పకుండా స్వయంగా వచ్చి స్వీకరించండి. చిత్ర పరిశ్రమలోని ప్రతి ఒక్కరికీ ఇది నా విజ్ఞప్తి. అందరూ అర్థం చేసుకుంటారని అనుకుంటున్నాను అని దిల్ రాజు పేర్కొన్నారు. వేడుకకు హాజరై, విజయవంతం చేసిన వారందరికీ ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్ ధన్యవాదాలు తెలిపారు.

## బాసరలో విషాదం

**మొదటి పేజీ తరువాయి...**

స్థానికంగా ఉన్న గోదావరిలోకి దిగారు. వీరిలో ఐదుగురు యువకులు గోదావరిలో మునిగి మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానికులు గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు గజ ఈత గాళ్లతో సహాయక చర్యలు చేపట్టారు. మృతులు రాకేష్, వినోద్, మదన్, రితిక్‌గా గుర్తించగా మరో యువకుడు భరత్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. గోదావరిలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో యువకులు మునిగిపోయినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందజేశారు. కుటుంబ సభ్యులకు ఈ విషయం తెలియడంతో విలపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.




## దేశంలో 7,400లకు చేరిన కోవిడ్ కేసులు

న్యూఢిల్లీ జూన్ 15 (ప్రభాత ఉదయం)

దేశంలో కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. తాజాగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటా ప్రకారం.. గత 24 గంటల్లో భారతదేశంలో 269 కొత్త కోవిడ్-19 కేసులు నమోదు అయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య 7,400కు చేరింది. ఈ క్రమంలో 9 మరణాలు సంభవించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పలు రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు రోజు రోజుకూ విపరీతంగా పెరిగిపోతున్నాయి.

**రాష్ట్రాల వారీగా యాక్టివ్ కేసులు**

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. కేరళలో అత్యధిక కేసులు నమోదయ్యాయి. అక్కడ కరోనా కేసులు 2109కి చేరుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 102 యాక్టివ్ కేసులు, అస్సాంలో 26, బీహార్‌లో 41, చండీగఢ్‌లో 2, ఛత్తీస్‌గఢ్‌లో 50, రాజధాని ఢిల్లీలో 672, గోవాలో 6, గుజరాత్‌లో 1437, హర్యానాలో 97, జమ్మూ కాశ్మీర్‌లో 9, జారండ్‌లో 25, కర్ణాటకలో 527, లడఖ్‌లో 3, మధ్యప్రదేశ్‌లో 120, మహారాష్ట్రలో 613, మణిపూర్‌లో 5, ఒడిశాలో 45, పంజాబ్‌లో 29, రాజస్థాన్‌లో 180, సిక్కింలో 50, తమిళనాడులో 232, తెలంగాణలో 8, త్రిపురలో 2, ఉత్తరాఖండ్‌లో 5, ఉత్తరప్రదేశ్‌లో 248, పశ్చిమ బెంగాల్‌లో 747, పుదుచ్చేరిలో 10 కరోనా కేసులు నమోదు అయ్యాయి.

అదే సమయంలో ఇప్పటివరకు దాదాపు 11,967 మంది పేషెంట్లు ట్రీట్మెంట్ తీసుకుని డిశ్చార్జ్ అయ్యారు. అదే సమయంలో ఒక్క యాక్టివ్ కోవిడ్ కేసు కూడా లేని రెండు రాష్ట్రాలు ఉన్నాయి. అవి అరుణాచల్ ప్రదేశ్, మిజోరం. ఈ రెండు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు ఒక్క యాక్టివ్ కరోనా కేసు కూడా నమోదు కాకపోవడం గమనార్హం.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

# రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్





ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..

రాజేంద్రనగర్,జూన్15(ప్రభాత ఉదయం) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిండు నూరేళ్ళ సంతోషంగా ఉండాలని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర టీయూఎఫ్ఐడీసీ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం చేశారు.ఈ సందర్భంగా బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ...భట్టి విక్రమార్క నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వేణుగౌడ్,అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ గొంది ప్రవీణ్ రెడ్డి,రంగారెడ్డి డిస్ట్రిక్ట్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొండకళ్ళ నాగేందర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్.రవీందర్ కుమార్,బిబ్లాక్ ప్రెసిడెంట్ ఖలీద్,అత్తాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.మహేందర్,ఎస్.కీర్తన్,బంటియా,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్**

నార్సింగి,జూన్15(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారం (5కేరన్), వన మహోత్సవ కార్యక్రమాన్ని నార్సింగి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గండిపేటలోని మెలుహ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదేవి హాజరయ్యారు.ఈ సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని వారు మొక్కలు నాటి అనంతరం ఐదు కిలోమీటర్ల పరుగును జెండా ఊపి ప్రారంభించారు. మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి ప్రారంభించారు. అనంతరం 5కేరన్ లో పాల్గొన్న ప్రతిభావంతులందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 100 రోజుల ప్రణాళికతో ప్రజా సమస్యలను గుర్తిస్తూ ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 5%ఖ% రన్ తో పాటు ప్రజా అవసరాలను గుర్తించి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులు ఎప్పటికప్పుడు చర్చించి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని తెలిపారు.ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.



# నిత్యం యోగ సాధనతో ఆరోగ్యవంతంగా జీవనం

### శ్రీవివేకానంద యోగా సమితి అధ్యక్షుడు ఓరుగంటి భద్రయ్య గుప్తా గురూజీ.

### 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తో భారీ ఏర్పాట్లు

లిరాజేంద్రనగర్, జూన్ 15 (ప్రభాత ఉదయం)నిత్యం యోగ సాధనతో మనిషి జీవన ప్రమాణాలు ఆరోగ్యవంతంగా మారుతాయని శ్రీ వివేకానంద యోగా సమితి అధ్యక్షుడు ఓరుగంటి భద్రయ్య గుప్తా గురూజీ అన్నారు. ప్రతి నిత్యం శుభోదయ వేళ యోగ సాధన చేయడం ప్రతి ఒక్కరి దిన చర్యలో భాగం కావాలని ఆయన సూచించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈనెల 21వ తేదీన కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులోభాగంగా ఆదివారం రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, మైలాదేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ టీ.ప్రేమ్ దాస్ గౌడ్, యోగాసన విశారద వ్యవస్థాపక అధ్యక్షుడు బీరెల్లి చంద్రారెడ్డి, వైఫ్ అండ్ బిజినెస్ కోచ్, ట్రైనర్, మోటివేషన ల్ స్పీకర్ మహేంద్రగురు తదితరులను సమితి ప్రతినిధులతో కలసి వెళ్లి ఆహ్వానించారు. అనంతరం దుర్గా నగర్, మార్కండేయనగర్, గణేష్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రతి రోజు యోగా చెద్దాం... ఆరోగ్య వంతంగా జీవిద్దాం... అన్న నినాదాలు చేస్తూ వివేకానంద యోగ సమతి ఆధ్వర్యంలో యోగా చైతన్య ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రాంత ప్రజలను 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో యోగా సమితి కార్యదర్శి బి.కృష్ణయ్య, ప్రతినిధులు వెంట కటేశ్వర్రావు గురూజీ, రవీంచర్, ఎల్లప్ప , సురేష్, డా. ప్రకాష్, బాస మ హేందర్, శంకర్ కుమార్, పద్మజ , సునీత, సరిత, బాబుయాదవ్, వీరేందర్ యాదవ్, విజయ లక్ష్మి, భారతి, మంగమ్మ, సితా రాంపాండు,బాబు రామ్, నర్సింహా, ఆజాద్, మాలతి, మనోజ్ రానా, లాల్ జీ మహేష్, పాండురంగం. మనోష్, వెంకటేష్ యాద వ్ , రమేష్ గుప్త, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విద్యార్థులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### విద్యా హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభిస్తున్న అప్ నాయకుడు బుర్ర రాము గౌడ్, హేమ జిల్లోజు

బుద్వేల్, జూన్ 15(ప్రభాత ఉదయం): తెలంగాణలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వ పరిపాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిన దుస్థితిని ఆమ్ ఆద్మీ పార్టీ (అప్) తీవ్రంగా ఖండిస్తోంది. 2023 ఎన్నికల సందర్భంగా చేసిన గొప్ప హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించి, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయ నియామకాలు లేని పరిస్థితిలో లక్షలాది విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టింది. కాంగ్రెస్ హామీలు– కేవలం కాగితపు హామీలే అన్నారు . విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డ్ ఉన్నత విద్య చదువుతున్న బాలికలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ డిజిటల్ తరగతులు, బలమైన పాఠశాల మౌలిక సదుపాయాలు ఖాళీ ఉపాధ్యాయ స్థానాల భర్తీకానీ 18 నెలలు గడుస్తున్నా వాటిలో చాలా అమలవ్వలేదు:

పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందకపోవడం చాలా దురదృష్టకరం. ముఖ్యమంత్రి గారే విద్యా శాఖ మంత్రి అయినప్పటికీ పరిస్థితి ఇంత దయనీయంగా ఉండటం అత్యంత దిగజారుడు పరిపాలనకు నిదర్శనం. ఎన్ ఈ పీ, యునెస్కో ప్రామాణికంగా సూచించిన 15–20 శాతం ఖర్చుతో పోల్చితే తెలంగాణ గణనీయంగా వెనుకబడింది. ఇది ఉపాధ్యాయుల కొరత, విద్యా ఫలితాల పతనం, మౌలిక సదుపాయాల లోపాలకు ప్రధాన కారణం.

అప్ తెలంగాణ విద్యా ఉద్యమ కార్యాచరణ

రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యంగా ఉండటాన్ని వెలుగులోకి తెచ్చేందుకు, అప్ తెలంగాణ మూడు దశల విద్యా ఉద్యమాన్ని ప్రారంభిస్తోంది:

ప్లకార్డులతో నిరసన – సోమవారం, 16 జూన్ 2025, సాయంత్రం 4 గంటలకు, అంబేడ్కర్ విగ్రహం, హైదరాబాద్ (కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేయడాన్ని నిరసిస్తూ) విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి– గురువారం, 19 జూన్ 2025, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీసు, హైదరాబాద్ (పుస్తకాలు, యూనిఫాంలు, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులపై తక్షణ చర్యకు డిమాండ్)

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల పరిశీలన అన్ని జిల్లాల్లో

విద్యా ఎసీఓలు, తల్లిదండ్రుల సంఘాలతో కలిసి పాఠశాలల స్థితిగతులపై నివేదిక

అప్ తెలంగాణ డిమాండ్లు:

అన్ని పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలను తక్షణం పంపిణీ చేయాలి

విద్యా భరోసా కార్డును అన్ని విద్యార్థులకు అందించాలి

ఉచిత స్కూటర్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి

ఉపాధ్యాయ నియామకాలను తక్షణం పూర్తి చేయాలి

విద్యా బడ్జెట్ను కనీసం మొత్తం బడ్జెట్లో 15% స్థాయికి పెంచాలి ప్రజలకు పారదర్శకంగా విద్యా ఖర్చులపై డాష్ బోర్డు విడుదల చేయాలి

ఆర్ టీ ఐ చట్టం ప్రకారం 25% ప్రవేశాలను ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హేమ జిల్లోజు

ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణపై చర్యలు తీసుకోవాలిఇంకొక అంశంగా, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుపై నియంత్రణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి. ఢిల్లీ మరియు పంజాబ్ లో అప్ ప్రభుత్వాలు విజయవంతంగా ఫీజు నియంత్రణ విధానాన్ని అమలు చేసి ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వాస్తవ మౌలిక సదుపాయాలకు అనుగుణంగా మాత్రమే ఫీజు పెంపును అనుమతించాలి. ఏ పాఠశాల అయినా 10% కంటే అధికంగా ఫీజు పెంచితే అది చట్టవిరుద్ధమని ప్రకటించాలి. ఇది తల్లిదండ్రుల ఆర్థిక భారం తగ్గించడంలో కీలకం.

తెలంగాణ విద్యార్థులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్ ఖండిస్తుంది

విద్య అనేది బిక్ష కాదు – అది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21–%ూ% ప్రకారం హక్కు. ముఖ్యమంత్రి విద్యాశాఖను అధిష్ఠించగా కూడా పిల్లలకు పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదు

–అది విద్యార్థులపై చేసిన అన్యాయం,

తెలంగాణ రాష్ట్రంలో విద్యా న్యాయానికి పోరాడే ప్రతి తల్లిదండ్రి, విద్యార్థి, ఉపాధ్యాయునితో %ూ్యా% నిలు

(పుస్తకాలు, యూనిఫాంలు, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులపై తక్షణ చర్యకు డిమాండ్)

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల పరిశీలన– అన్ని జిల్లాల్లో

విద్యా ఎసీఓలు, తల్లిదండ్రుల సంఘాలతో కలిసి పాఠశాలల స్థితిగతులపై నివేదిక

అప్ తెలంగాణ డిమాండ్లు:

అన్ని పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలను తక్షణం పంపిణీ చేయాలి

విద్యా భరోసా కార్డును అన్ని విద్యార్థులకు అందించాలి

ఉచిత స్కూటర్ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలి ఉపాధ్యాయ నియామకాలను తక్షణం పూర్తి చేయాలి

విద్యా బడ్జెట్ను కనీసం మొత్తం బడ్జెట్ లో 15% స్థాయికి పెంచాలి.

ప్రజలకు పారదర్శకంగా విద్యా ఖర్చులపై డాష్బోర్డు విడుదల చేయాలి

ఆర్ టీ ఐ చట్టం ప్రకారం 25% ప్రవేశాలను ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాలి

ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణపై చర్యలు తీసుకోవాలిఇంకొక అంశంగా, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుపై నియంత్రణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి. ఢిల్లీ మరియు పంజాబ్లలో అప్ ప్రభుత్వాలు విజయవంతంగా ఫీజు నియంత్రణ విధానాన్ని అమలు చేసి ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా వాస్తవ మౌలిక సదుపాయాలకు అనుగుణంగా మాత్రమే ఫీజు పెంపును అనుమతించాలి. ఏ పాఠశాల అయినా 10% కంటే అధికంగా ఫీజు పెంచితే అది చట్టవిరుద్ధమని ప్రకటించాలి. ఇది తల్లిదండ్రుల ఆర్థిక భారం తగ్గించడంలో కీలకం.

తెలంగాణ విద్యార్థులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్ ఖండిస్తుంది

విద్య అనేది బిక్ష కాదు – అది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21–%ూ% ప్రకారం హక్కు. ముఖ్యమంత్రి విద్యాశాఖను అధిష్ఠించగా కూడా పిల్లలకు పాఠ్యపుస్తకాలు, ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదు – అది విద్యార్థులపై చేసిన అన్యాయం. తెలంగాణ రాష్ట్రంలో విద్యా న్యాయానికి పోరాడే ప్రతి తల్లిదండ్రి, విద్యార్థి, ఉపాధ్యాయునితో అప్ నిలుస్తుంది.

## నేడు రాజేంద్రనగర్, కాటేదాన్, హిమాయత్ సాగర్,

# మైలార్దేవ్ పల్లి, షాపూర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/బండ్లగూడ/శంషాబాద్, జూన్ 15(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం సోమవారం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని సహారా హోమ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదున్నర వరకు ఓల్డ్ జల్లాల బాబా నగర్, న్యూ జలాల్ బాబా నగర్, పిల్లర్ నెంబర్ 249, మహమూదాబాద్, హ్యాపీ హోమ్స్ ఫర్ ట్యూనర్, సహారా హోమ్స్ పరిసర ప్రాంతాలు, పరమారెడ్డి విద్యుత్ ఫిటర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల పది నిమిషాల వరకు ఉప్పరపల్లి, చింతల్ మెట్, హరినాథ్ రెడ్డి కాలనీ, బాసి బాబా విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిదిన్నర నుండి మధ్యాహ్నం 12:30 వరకు చింతల్ మెట్, బాసిత్ బాబా, అక్బర్ హిల్స్, డైరీ ఫార్మ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో సోమవారం ఉదయం వివిధ



మరమ్మత్రా నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. సెక్షన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు లక్ష్మి గూడ, హౌసింగ్ బోర్డ్ కాలనీ, గణేష్ నగర్, శమా టెంట్ హౌస్, బాబా టెంట్ హౌస్, టి ఎన్జీవోస్ కాలనీ, అమ్మ గార్డెన్, పైనీరు స్కూల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**మైలార్దేవ్పల్లి లో...**

మైలార్దేవ్పల్లి విద్యుత్తు సెక్షన్ పరిధిలో సోమవారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు అయేషా కాలనీ, అలీ నగర్, అహమ్మద్ నగర్, కింగ్స్ ఎవెన్యూ, యూసఫ్ గుల్షన్ కాలనీ, ఆశమాబాద్ టవర్ గల్లి, రీగల్ గార్డెన్, గుమ్మడి కృష్ణారెడ్డి నగర్, సుభాన్ కాలనీ ఫేస్ 1,2, వినాయక్ నగర్, పల్లె చెరువు, అబ్దుల్లా కాలనీ , జహంగీరాబాద్ రహమత్ నగర్ లక్ష్మీగూడ విద్యుత్ ఫీడర్ల పరిధిల లో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు క్రిస్టల్ టౌన్ రెహ మత్ కాలనీ, అబ్దుల్లా కాలనీ, మిల్లక్ నగర్, జహంగీరాబాద్, లింక్ సిటీ, పటేల్ నగర్, హరిజన్ బస్తి, రాజీవ్ గాంధీ నగర్, దస్తగిరి నగర్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్లో...**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మిలిటరీబి2 విద్యుత్ స్పీకర్ పరిధిలో సోమవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు ఈ ఆంటీ కాలనీ ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్, విశ్వాస నగర్ టౌన్షిప్ మ్యాప్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

**షాపూర్ లో...**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం పెద్ద తోపురా విద్యుత్ పీటర్ పరిధిలో సోమవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు, పాలమాకుల అగ్రికల్చర్ లీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడానికి విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. రిసెప్షన్ పరిధిలో పెద్ద తూప్రా, పెద్ద తూప్రా తాండ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఎంత రాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల ఇంజనీర్లు తెలిపారు.

ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



లక్ష్మిగూడ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు జోగి రవి, సూరెడ్డి వినయ్ రెడ్డి తదితరులు



కిష్టమ్మ గుట్ట లోని శ్రీ కృష్ణుని ఆలయం వద్ద మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు వై శ్రీధర్, కోరని సదానంద్, పసుపుల సందీప్ ముదిరాజ్ లు

బుద్వేల్, జూన్ 15(ప్రభాత ఉదయం): భారత ప్రధాని నరేంద్రమోడీ పాలన లో గడిచిన 11 సంవత్సరాలలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని బీజేపీ దళితమోర్చా చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ జోగి రవి అన్నారు. మైలార్దేవుపల్లి డివిజన్ 2 అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం లక్ష్మీగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం లో దేశం ఎంతో మార్పు చెందిందన్నారు. శరవేగంగా మౌళిక సదుపాయల వృద్ధి, సంక్షేమ పథకాల విస్తరణ, డిజిటల్ పరివర్తనతో దేశం ప్రపంచ స్థాయి గుర్తింపును సాదించిం దన్నారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మార్గదర్శక నినాధం ఈ రోజు దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి దోహద పడిందన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడికె రాజు, నాయకులు బొమ్మ రాజు నర్సింహ్మా, రావుల భాస్కర్, నవారు మురళీధర్ రెడ్డి వల్లూరు శ్రీనివాస్, జి.శ్రావణ్ కుమార్, ఎం.ప్రభాకర్, అడికె మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్, గూడురు ఆంజి, శివ శంకర్, పవన్, అడికె అభిలాష్, కొండల్, అంకిత్, శశికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బుద్వేల్ కిష్టమ్మ గుట్టలో...

బీజేపీ చేపట్టిన తల్లి వందనం కార్యక్రమంలో భాగంగా ఆదివారం కిష్టమ్మ గుట్ట శ్రీ క్రిష్ణుని దేవాలయం ఆవరణలో ఆ పార్టీ నాయకులు మొక్కలు నాటారు. రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ పి.మల్లేశ్ యాదవ్. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానంద్. డి.సత్యనారాయణ ముదిరాజ్, హరికిషన్ జీ, రాఘవేంద్ర చారి. శత్రుఘ్న, బాలక్రిష్ణ సురేందర్, వెంకటేశ్. ప్రకాశ్ నాయక్లతో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




## అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు

రాజేంద్రనగర్, జూన్ 15(ప్రభాత ఉదయం)అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సిపిఐ రాజేంద్రనగర్ మండలంలోని అంబేద్కర్ నగర్ శాఖ 3వ మహాసభ సిపిఐ కార్యాలయం దేవరాజ్ భవన్ లో జరిగినది ఈ సమావేశానికి మండల సహాయ కార్యదర్శి షేక్ షఫీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాలు నర్సింగ్ రావు పాల్గొని మాట్లాడుతూ... 100 వసంతాల లోకి అడుగుపెడుతున్న కమ్యూనిస్టు పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు. రాజేంద్రనగర్ మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలన్నీ కూడా అమలు చేయడానికి సిపిఐ పార్టీ కృషి చేయాలని ఆయన అన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండలంలో పేదల పక్షాన ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభలో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి రియాజ్ లు మాట్లాడారు. ఈ మహాసభలో నూతన కమిటీని ప్రకటించారు అంబేద్కర్ నగర్ కార్యదర్శిగా బండారి శాంతమ్మ , సహాయ కార్యదర్శిగా బి వనమ్మ , కమిటీ నెంబర్లుగా సుశీల, యాదమ్మ, అండాలు, బాలమణిని ఎన్నుకున్నారు మండల సిపిఐ ఆఫీస్ కార్యదర్శి సత్యం , కృష్ణ, లక్ష్మణ్ ,చెన్నకేశవులు, రాములు, తదితరులు పాల్గొన్నారు.





రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

## ఒకే వర్గం వారిపై కేసులు నమోదు చేయడం బాధాకరం: బీజేపీ

బుద్వేల్, జూన్15(ప్రభాత ఉదయం) : ఈ నెల 8వ తేదీన ఆదివారం లక్ష్మీగూడ లో జంతు కళేబరాలతో ఉన్న డీసీఎంతో పాటు అత్తాపూర్ పాండురంగానగర్ లో ఆటోలో ఆవులను వధిం చడానికి తీసుకువెళుతుండగా అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు బనాయించారంటు ఆదివారం రాజేంద్రనగర్ డివిజన్ డీసీపీ కార్యాలయం ముందు బీజేపీ అనుబంధ సంఘాలు నిరసన చేపట్టాయి. విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్, గోరక్షదళ్, ఆర్ఎస్ఎస్ లతో పాటు బీజేపీ నాయకులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. యువకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. డీసీఎం లలో, ఆటోలలో ఆవులను, జంతు కళేభరాలను తరలిస్తున్న వారిపై సైతం కేసులు నమోదు చేయాలన్నారు. ఒకే వర్గంపై కేసులు నమోదు చేయడం బాధాకరణమన్నారు. రాజేం ద్రనగర్ డీసీపీ అందుబాటులో లేకపోవడంతో ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యకుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు టి.అంజన్ కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పి. మల్లేశ్ యాదవ్, విశ్వహిందు పరిషత్ నాయకులు రమేశ్ బాబు, గోరక్ష ప్రముఖ్ విశాల్ ప్రసాద్, విశాల్ సునాకర్, భానుమూర్తి, దీపక్ యాదవ్, ముఖేశ్ యాదవ్, సేన రాహుల్, శ్రీరామ్ యాదవ్, డీజే శ్రీనివాస్, బీజేపీ నాయకులు ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, నవీన్ యాదవ్, జోగి రవి, డి.లక్ష్మీనారాయణ, ఎస్. విజయ్ కుమార్, అడికె రాజు, ఎన్.జగన్, ఎ.జనార్ధన్, హరికిషన్ జీ, ఎస్.వినయ్ రెడ్డి, సందీప్ ముదిరాజ్, సులిగె వెంకటేశ్, ఎం. నగేశ్ యాదవ్ లు పాల్గొన్నారు.



ఏసీపికి వినతి పత్రం అందచేస్తున్న బీజేపీ నాయకులు

## నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా 1,084 రైతు వేధికలలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యానికి శ్రీకారం



ఏర్పాట్ల గురించి తెలుసుకుంటున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

బుద్వేల్, జూన్ 15(ప్రభాత ఉదయం): రాష్ట్రంలో నూతనంగా 1,034 రైతు వేధికలకు కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. వాటిని సోమవారం సాయంత్రం 4 గంటలకు రాజేంద్రనగర్ లో గల వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం నుంచి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించి రైతు వేధికలలో రైతుల తో రైతు నేస్తం కార్యక్రమంలో మాట్లాడతారన్నారు. అందుకు కావాల్సిన వీడియో ఏర్పాట్లను ఆదివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ0 వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య లతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇప్పటికే 566 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం కల్పించి ప్రతి మంగళవారం రైతునేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆదర్శ రైతుల అనుభవాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలను రైతులకు తెలియజేయడం జరుగుతుం దన్నారు. ఇప్పటి వరకు 6.35లక్షల మంది రైతులు ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్త0 కార్యక్రమంలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి, రైతాంగానికి అధిక ప్రాధన్యత ఇచ్చి ముందుకు సాగుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ఒకటిన్నర సంవత్సర కాలంలో దాదాపుగా రూ. 78వేల కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. రుణమాపి. సన్న ధాన్యానికి బోనస్, అన్ని రకాల పంటలకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు, అన్ని పంటలకు సబ్సిడీ పై సూక్ష్మ సేధ్య పరికరాల సరఫరా వంటివి చేపడుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు.



బుద్వేల్ బొడ్రాయి వద్ద బస్తీ ప్రజలు

## బుద్వేల్ బొడ్రాయి పండుగ 8వ వార్షికోత్సవాలు

బుద్వేల్, జూన్ 15(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ లో ఆదివారం బొడ్రాయి పండుగ 8వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానక పెద్దలు, బుద్వేల్ సంక్షేమ సంఘం సభ్యులు, బొడ్రాయి కమిటీ కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహిం చారు. బుద్వేల్ గ్రామాన్ని చల్లంగా చూడాలని స్వామీ వారికి పూజలు చేశారు. వర్షాలు కాలానికనుగుణంగా కురవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగవద్దని ప్రార్థించారు. ఎనిమిది సంవత్సరాల క్రితం బొడ్రాయి పండుగ నిర్వహించిన అనంతరం బుద్వేల్ బస్తీ ఎం తగానో విస్తరించడం, అభివృద్ధి చెందడం జరిగిందన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌లో 2,046 కేసుల పరిష్కారం

### న్యాయమూర్తి నీలిమ

రాజేంద్రనగర్, జూన్ 15(ప్రభాత ఉదయం) జాతీయ లోక్ అదాలత్ లో 2,046 కేసుల పరిష్కారం అయ్యాయని రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,11 వ అదనపు న్యాయమూర్తి నీలిమ తెలిపారు. ఆదివారం రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని రాజేంద్రనగర్ లో జాతీయ లోక్అదాలత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,11 వ అదనపు న్యాయమూర్తి నీలిమ ఆద్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా మ్మెత్తం 2,046 కేసులను పరిష్కరించారు.ఇందులో రాజీపడిన కేసులు 274,అడ్మిషన్ కేసులు 423,డంకన్ డ్రైవ్ కేసులు 957, సైబర్ క్రైమ్ కేసులు 118, ఇ-పెట్టి కేసులు 274 లను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో 13వ అదనపు న్యాయమూర్తి నిష్క పాత్రుడు, స్పెషల్ కోర్టు న్యాయమూర్తి రవికుమార్, ఏపీపీ ప్రవీణ్ నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి,కార్యదర్శి బందయ్య, లోక్అదాలత్ సభ్యులు వెంకట్ రెడ్డి, సుదర్శన్, సుధాకర్ రెడ్డి,సుజాత, వరప్రసాద్,శ్రీనివాసులు,,ణేశ్వర్ చారి, తలారి శ్రీ శైలం, కోర్టు సిబ్బంది రవీందర్, వెంకటరంగారెడ్డి, మంజుల, సునిత, నరేష్ గౌడ్, సంబంధిత ఠాణాల ఎస్ హెచ్ ఓ లు,సిబ్బంది,బార్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## 97వ పురస్కారం అందుకున్న డాక్టర్ వేము వందనం



పురస్కారం అందుకుంటున్న డాక్టర్ వేము వందనం

రాజేంద్రనగర్, జూన్ 15(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమవతి పేట భవానీ కాలనీ కి చెందిన డాక్టర్ వేము వందనం సాంస్కృతిక రంగంలో రాణిస్తూ 97 పురస్కారం అందుకున్నారు. తెలంగాణా రాష్ట్ర సాంస్కృతిక సంస్థల కళాకారులు సమాఖ్య , రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సభలో కవి, రచయిత డాక్టర్ వేము వందనంకు విశిష్ట సేవాకీర్తి పురస్కారం-2025 అందించారు. ఈ పురస్కారాన్ని సంస్థ అధ్యక్షులు వై ఎస్ శర్మ, ప్రధాన కార్యదర్శి సుప్రియా గుప్తల చేతుల మీదుగా 97వ పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందదాయకమైన విషయమని అందించిన సంస్థ గణాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీరాంనగర్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్ బస్తీల సమస్యలు పట్టవా?



నేతాజీ నగర్ రహదారుల్లో పారుతున్న మురుగు నీరు



ఇండ్ల మధ్యలో చెత్త

బుద్వేల్, జూన్15(ప్రభాత ఉదయం) : మైలార్దేవుపల్లి డివిజన్ శ్రీరాంనగర్, వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్ బస్తీలలో కనీస వసతులు లేక ప్రజలు దయానీయ పరిస్థితులలో కాలం వెల్లదీస్తున్నారని బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్ అన్నారు. శుబోధయం మైలారేవుపల్లి కార్యక్రమంలో బాగంగా ఆదివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలసి ఆయా బస్తీలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రోడ్లపై మురుగునీటి ప్రవాహం, చెత్త చెదారం, కంకర తేలిన రోడ్లు, వెలగని వీధి దీపాలు లాంటి సమస్యలతో ప్రజలు సహజీవనం చేస్తున్నారన్నారు. నడవడానికి వీలు లేని విదంగా రహదారులు తయారైనాయన్నారు. కంచె లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కారణంగా ప్రజలు ప్రమాదాలకు గురౌతున్నారన్నారు. మైలారేవుపల్లి లో ప్రజా ప్రతినిధులు గానీ, అధికారులు గానీ ఏం చేసు బిన్నారని ఆయన ప్రశ్నించారు. సమస్యలను ఎవరు పరిష్కరించాలని గుర్తు చేశారు. కోట్లాది రూ పాయలు అభివృద్ధి కోసం బర్చు చేస్తున్నామంటున్న వారు అవి ఎక్కడ ఖర్చు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వీటిపై అధికారులకు వినతి పత్రం అందజేస్తామని, అయినా స్పందించక పోతే రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ, జలమండలి కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నోములు రాము యాదవ్, యువత అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, బండ రాజేశ్ యాదవ్, ఎడ్లకాడి సూర్యం, మైసిరెడ్డి, జి.రాజు, జగదీశ్, వెంకటరమణ, చిరంజీవి, భూదేవి, అరుణరెడ్డి, సరిత, ఎగ్గె శ్రీకాంత్, అనిల్, మహేశ్, అశోక్ కుమార్, సందీప్ గుప్తా. సునీల్ రాజు, క్రాంతి, వేణు, సిం హాచలం తదితరులు పాల్గొన్నారు.



తవ్వి వదిలేసిన రోడ్లు

# అంగరంగ వైభవంగా నూకాంబిక అమ్మవారి జాతర

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ .. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



కూకట్‌పల్లి, జూన్ 15 (ప్రభాత ఉదయం) తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరకపుడి గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు శ్రీ గౌరి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె, ఘటాల ఊరేగింపు మహెూత్సవానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సిఐ నరసింహ లతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీ గౌరి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నూకాంబిక అమ్మవారి జాతర సారె, ఘటాల ఊరేగింపు మహెూత్సవం ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, శ్రీ శ్రీ శ్రీ ఎర్రపోచమ్మ ఆలయం ప్రాంగణం నుండి చిత్తారమ్మ ఆలయం వరకు ఊరేగింపు గా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకునేందుకు వీలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అని, ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, బోనాలు వైభవంగా నిర్వహించుకునేల అన్ని ఏర్పాట్లు, మౌళిక వసతులు ప్రభుత్వం కలిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



గద్వాల జిల్లా విశ్వహిందూ పరిషత్ నూతన కార్యవర్గం


## విశ్వహిందూ పరిషత్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15(ప్రభాత ఉదయం) విశ్వహిందూ పరిషత్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం గద్వాలలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షులు జగదీశ్వరయ్య ఎన్నుకున్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులుగా అల్లూరి ఫణి మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా బి. ఆనంద్, ఉపాధ్యక్షులుగా బ్రహ్మేశ్వర్ రెడ్డి, మాణిక్య వెంకటేశ్వర్, మరిడి శ్రీకాంత్, జయ శ్రీ, సహ కార్య దర్శులుగా శ్రీకాంత్ రెడ్డి, మనోజ్ రెడ్డి, వెంకటేష్, మరియు మల్లేశ్వర రెడ్డి ఎన్నుకోబడ్డారు. అదేవిధంగా విశ్వహిందూ పరిషత్ వివిధ ఆయామాలకు సంయోజకులుగా మల్లికార్జున సాక్ రే , తిరుపతి మణి, విజయ్ కుమార్, వెంకటేష్, శేషగిరిరావు, రంగనాయకులు, రవీంద్ర సింహాచార్య, భాను ప్రకాష్ లను, విశేష సంపర్క ప్రముఖ్ గా అల్లూరి రాము విశ్వసంపర్ ప్రము ఖ్ గా ఈశ్వరయ్యలను ఎన్నుకున్నారు.



## దయానంద విద్యాసమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 15(ప్రభాత ఉదయం)గద్వాలలోని వేద నగర్ లో ఉన్న దయానంద విద్యాసమితి నందు ఆదివారం ఉచిత వైద్య సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తలమర్ల మోహన్ రెడ్డి , పాఠశాల కార్యదర్శి బండ్ల నాగేశ్వర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉచిత వైద్య సేవ అందిస్తున్నట్లు దయనంద సమితి వారు తెలిపారు. డాక్టర్ దామ వంశీ, డాక్టర్ పి మానసవీణ ఆధ్వర్యంలో..ప్రతి ఒక్కరికి బీపీ షుగర్ , టెస్టు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. దాదాపు120 మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇచ్చారు. వర్షాకాలం రాబోతుంది కాబట్టి ప్రజలు చేతులు బాగా శుభ్రంగా కడుక్కొని ,ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచి, దోమలు రాకుండా శుభ్రత పాటించి , సీజనల్ వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ దామ వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుట్టా శ్రీనివాస్ ఆర్య, ప్రిన్సిపాల్ హరినాథ్ రెడ్డి, సమన్వయకర్త మనోజ్ దోత్రే, రామచంద్ర సఫారీ, జేరుబండి వినయ్ మమ, పబ్బతి సుధాకర్, నరేంద్ర గణప తదితరులు పాల్గొన్నారు.



## ఆదరణ ఫౌండేషన్ రాందేవ్ ఆసుపత్రి సంయుక్తంగా వైద్య శిబిరం

### విశేష ఆదరణతో హర్షం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు

కూకట్‌పల్లి, జూన్ 15 (ప్రభాత ఉదయం) సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం ఆదరణ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉ ఒడడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ సునీత, డాటర్ శృతి, డాక్టర్ మణి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సుమిత్ర, కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్

కూకట్‌పల్లి, జూన్ 15 (ప్రభాత ఉదయం) టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రమేష్, సీఎం కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ ని సీఎం అభినందించారు .పార్టీలో మరింత ఉన్నత స్థానానికి ఎదిగేందుకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను ఇరువురి నేతలు చర్చించారు.



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ జూన్ 15, (ప్రభాత ఉదయం బ్యూరో): హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లుజన్మదిన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించిజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . అనునిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో ఆ భగవంతుడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు.



## గవర్నర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ అవార్డు అందుకున్న వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్


వరంగల్ జూన్ 15 (ప్రభాత ఉదయం బ్యూరో): రక్తదానాన్ని చేసేందుకు అత్యధిక సంఖ్యలో ప్రోత్సహించినందుకుగాను రెడ్ క్రాస్ సంస్థ వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్ హై బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డు ప్రకటించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రాజభవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా వరంగల్ సిపి ఈ అవార్డును అందుకున్నారు.



## శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

వరంగల్ జూన్ 15, (ప్రభాత ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లాలో ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం భారీగా తరలి వచ్చారు. పాఠశాలలకు వేసవి సెలవులు ముగియడంతో చివరి ఆదివారం కావడం వల్ల భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జాతరజరుగుతుంది.అయినప్పటికీప్రతిరోజు భక్తులు వస్తూ అమ్మవార్లను దర్శించుకోవడం జరుగుతుంది. అమ్మవార్లకు పసుపు కుంకుమ చీరే సారే బంగారం ( బెల్లం) సమర్పించి మొక్కలు చెల్లించుకుంటున్నారు. తల్లుల దర్శనానికి తెలంగాణ నుంచి కాకుండా ఒడిస్సా ,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, సతీష్గడ్ రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.

## భార్య భర్తల మధ్య గొడవ, భర్త ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న కుమారస్వామి

బుద్వేల్, జూన్ 15(ప్రభాత ఉదయం): సంవత్సరం క్రితం పెళ్లైన భార్య భర్తల మధ్య గొడవ జరగడం, భర్త భార్యను కొట్టడంతో ఆమె స్పృహ కోల్పోయి లేవకపోవడంతో భయపడిన భర్త బట్టలు ఆరవేసే నైలాన్ తాడు తో ప్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సం ఘటన శనివారం రాత్రి బండ్లగూడ బవానీకాలనీ లో జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి..... నెల్లూరు కు చెందిన కుమార స్వామి (26), మౌనిక (25) లు భార్యభర్తలు. కుమార స్వామి సాఫ్ట్వేర్ గా పనిచేస్తుండగా మౌనిక ఇంట్లోనే ఉంటుంది. భర్త చేతికి ఉండాల్సిన బంగారు బ్రాస్లెట్ కనిపించకుండ పోవడంతో బ్రాస్లెట్ ఏమైందని భార్య భర్త కుమార స్వామిని అడిగింది. దీంతో శనివారం సాయంత్రం వీరిరువురు మధ్య గొడవ జరిగింది. ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు సర్ధిచెప్పారు. కొద్ది సేపు బాగానే ఉన్న భార్య భర్తలు తరిగి రాత్రి 11 గంటలకు మరొక సారి గొడవ పడ్డారు. దీంతో కుమార స్వామి భార్యను కొట్టాడు. ఆ దెబ్బలకు ఆమె స్పృహ కోల్పోయి పడిపోయింది. ఆమెను ఎంత లేపిన లేవకపోవడం తో చనిపోయిందని బావించిన కుమార స్వామి భయపడి బయట బట్టలు ఆరవేసే నైలాన్ తాడు ను తెచ్చుకుని ప్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గంట తర్వాత స్పృహలోకి వచ్చిన మౌనిక భర్త లోపలి నుంచి గడియ పెట్టుకున్న గదిని ఎంత తట్టిన తీయకపోవడం తో ఆమె పక్కింటి వారికి తెలిపింది. వారు వచ్చి తలుపులు గట్టిగా బాది తీయడంతో అప్పటికే ఆత్మహత్య చేసుకున్న కుమారస్వామి మరణించి కనిపించాడు. దీంతో వారు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కుమార స్వామి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608